# ప్రైవేట్‌లో లక్ష మందికి ఉద్యోగాలు ఇప్పించాం

## ● మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు వెల్లడి




**జ్యోతి ప్రజ్వలన చేసి జాబ్‌మేళా ప్రారంభిస్తున్న మంత్రి రావెల. చిత్రంలో మంత్రి ప్రత్తిపాటి**

నాదెండ్ల, న్యూస్‌టుడే: తెదేపా ప్రభుత్వం వచ్చాక రెండేళ్ల వ్యవధిలో లక్ష మంది యువతకు ప్రైవేట్ కంపెనీల్లో ఉద్యోగాలు ఇప్పించామని వ్యవసాయ శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. గుంటూరు జిల్లా చిలకలూరిపేట నియోజకవర్గంలోని గణపవరం సీఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో స్వర్ణాంధ్ర ఫౌండేషన్, వికాస స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో రెండ్రోజుల పాటు నిర్వహిస్తున్న మెగా జాబ్‌మేళాను సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి రావెల కిశోర్‌బాబుతో కలిసి ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ప్రత్తిపాటి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంట్రాక్టు కార్మికుల వేతనాన్ని రూ.6 వేల నుంచి రూ.12 వేలకు పెంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు దక్కిందన్నారు. మంత్రి రావెల మాట్లాడుతూ కంపెనీలకు అవసరమైన నైపుణ్యాంగల అభ్యర్థులకు మెరుగైన అవకాశాలు లభిస్తున్నాయన్నారు. మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల, గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్‌ను ఆదర్శంగా తీసుకుని ఉన్నతస్థాయికి ఎదగాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.